

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | శుక్రవారం 17 నవంబర్ 2023 | www.navatelangana.com

అబ్జర్వర్ల సమక్షంలో పోలీసు సిబ్బంది ర్యాండమైజేషన్

- పోలింగ్ విధుల కోసం మొత్తం 7131 సిబ్బంది
- జిల్లా ఎన్నికల అధికారి



5లో...

బాల్యం.. చెత్తలో

- బావిలో దిగి చెత్త సేకరించిన బాలిక
- ప్రమాదకరంగా బావి
- జాలీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరినా పట్టించుకోని బల్దియా



8లో...

ధరణిని బంద్ చేస్తే..
దళారీ రాజ్యమే

- కాంగ్రెస్ నాయకులు నోటికొచ్చినోట్టు మాట్లాడుతుండ్రు
- ప్రజలు ఏ పార్టీల చరిత్ర ఏంటో గుర్తుంచుకోవాలి
- మంచిప్ప రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన బాధితులకు నష్ట నష్టపరిహారం చెల్లిస్తాం
- డిచ్‌పల్లి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధరణిని బంద్ చేయడమంటే దళారీ రాజ్యాన్ని తిరిగి తీసుకురావడమేనని, ఏ పార్టీల చరిత్ర ఏంటో ప్రజలు గుర్తించుకోవాలని, కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని, వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. త్వరలోనే మంచిప్ప రిజర్వాయర్ పనులు పూర్తిచేసి నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లోని వ్యవసాయానికి ఇజ్రాయిల్ టెక్నాలజీతో ప్రతి మూడు ఎకరాలకు నీటిని అందిస్తామని అన్నారు. మంచిప్ప రిజర్వాయర్లో భూములు కోల్పోయిన బాధితులకు మంచి నష్ట నష్టపరిహారం చెల్లిస్తామని హామీనిచ్చారు. రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ ప్రజల నాయకుడని, అటువంటి మంచి మనిషిని అనుభవజ్ఞుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ నియోజకవర్గ ప్రజలపై ఉందని, బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలని సీఎం కోరారు. గురువారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ▸ మిగతా 6లో...



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి

పోలింగ్ బృందాల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో పోలింగ్ బృందాల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మాస్టర్ ట్రైనీలతో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఆయా నియోజకవర్గ స్థాయిలో ఈ.వి.ఎం.లు, వీవీప్యాట్‌ల నిర్వహణ, మాక్ పోలింగ్, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు అనుసరించవలసిన విధానాలపై రెండవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామని, వారికి స్పష్టమైన అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరుకు మార్గనిర్దేశం చేయుటకు పోలింగ్ బూత్ సమీపంలో ఓటర్ అసిస్టెన్స్ బూత్‌లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ బూత్ ఎదుట ఓటరు సమాచార నిమిత్తం బూత్ వివరాలు, ఎలా ఓటు వేయాలి, ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, అభ్యర్థుల జాబితా ఉన్న నాలుగు రకాల గోడ పత్రికలు ప్రదర్శించాలన్నారు.పోలింగ్ రోజుకి ఉదయం 5.30 గంటలకు ▸ మిగతా 6లో...

మాచారెడ్డిలో నకిలీ నోట్ల కలకలం



నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని గజియా నాయక్ తాండ ఎక్స్‌రోడ్‌లో గల హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో నకిలీ నోట్లు కలకలం రేపాయి. బంక్‌లో పెట్రోల్ కొట్టించుకున్న ఓ వ్యక్తి నకిలీ నోటును బంక్‌లో ఇచ్చాడు. దీంతో గమనించిన బంక్ సిబ్బంది నకిలీ నోటుగా గుర్తించారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొన్ని పార్టీల నాయకులు ప్రజలను ప్రచారానికి తీసుకువెళున్న విషయం తెలిసిందే. ఇందుకుగానూ ఒక్కొక్కరికి రూ.200, రూ.300 ఇస్తున్నారు. అయితే ఇవి ప్రచారంలో భాగంగా ఇచ్చిన నోట్లా..? లేక ప్రత్యేకంగా నకిలీ నోట్ల ముఠానే చలామణి చేస్తోందా? అనే పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏది ఏమైనా ఎన్నికల వేళ.. నకిలీ నోట్ల చెలామణిని ఎన్నికల అధికారులు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర ఆహార సంస్థ గిడ్డంగులకు తరలించుటకు
అవసరమైన స్థలాన్ని కేటాయించాలి

- అదనపు కలెక్టర్ చంద్ర మోహన్



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా నుంచి వచ్చే బాయిల్డ్, రా రైస్ సి.ఎం.ఆర్.ను రాష్ట్ర ఆహార సంస్థ గిడ్డంగులకు తరలించుటకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు అధికంగా హమాలీలలు ఏర్పాటు చేసి ఆన్‌లోడ్ చేసుకోవలసిందిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ ఎఫ్.సి.ఐ. అధికారులను కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎఫ్.సి.ఐ. అధికారులు, రాష్ర ఆహార సంస్థ గిడ్డంగుల మేనేజర్లు, రైస్ మిల్లుల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా నుండి రైస్ మిల్లర్లు ధాన్యం తరలించుటకు ఎక్కువ ఏ.సి.కే.లకు అవకాశం కల్పించడంతో పాటు గోదాములలో స్థలాన్ని అందుబాటులో ఉంచాలని, మిల్లర్ల నుండి వచ్చే ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొనుటకు ఆమోదించాలని కోరారు. రైస్ మిల్లర్లు తమకు నిర్ధారించిన సి.ఎం.ఆర్. రైస్‌ను భారత ఆహార సంస్థకు సకాలంలో తరలించాలని సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి దాదాగిరి

నవతెలంగాణ-బోధన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ బోధన్ మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో ఓ గ్రామంలో ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే షకీల్‌కు గ్రామానికి చెందిన పలువురు దళిత యువకులు తమ సమస్యలు చెప్పుకోడానికి ప్రయత్నించగా.. అక్కడ ఉన్న మండల స్థాయి నాయకుడు యువకులను వారి సమస్య చెప్పుకోనీయకుండా అత్యుత్సాహం ప్రదర్శించాడు. దళిత యువకులతో దురుసుగా వ్యవహరించినట్లు బాధిత యువకులు వాపోయారు. తాము ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు చెప్పడానికి వచ్చామని చెపుతున్నా ఆ నాయకుడు వినిపించుకోకుండా దురుసుగా వ్యవహరించాడని యువకులు తెలిపారు. ఆ దళిత యువకులు ఎమ్మెల్యేను కలవడానికి ప్రయత్నిస్తే సదరు నాయకుడు తమకు ఎమ్మెల్యే దగ్గరకు పోనీయకుండా చేశాడని యువకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటామని కావున తమకు ఎమ్మెల్యే సహకరించాలని వారు కోరుతున్నారు.

సుభాష్‌రెడ్డి సమక్షంలో కేసీఆర్‌కు మద్దతు



బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు దోమకొండ ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ సుభాష్‌రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ మెజారిటీకై మద్దతు తెలుపుతూ, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీబీపేట్ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్‌రెడ్డి, దోమకొండ పిఎసిఎస్ చైర్మన్ పన్యాల నాగరాజురెడ్డి, జనగామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదుగారి అశోక్ గౌడ్, టి.నారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేసే 6 పథకాలను వెంటనే అమలు చేస్తామని మండల అధ్యక్షుడు నందు పటేల్ తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డికి మద్దతుగా నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. పేద ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ అని, ఒకసారి అవకాశమివ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఎన్నికలకు గెలుపొందిన వెంటనే అమలు జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ ఒకసారి హామీ ఇస్తే ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని అన్నారు. ప్రజలందరూ సహకరించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు, నాయకులు తుమ్ సాయగౌడ్, శివప్రసాద్, యూసుఫ్, శంకర్‌నాయక్, శాంతయ్య, గంగారం తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ప్రచారంలో పాల్గొన అబ్రబోయిన స్వామి

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో పథకాలను ప్రజలకు వివరించారు. కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

డీఎస్పీ ఆధ్వర్యంలో కవాతు

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో గురువారం ఎల్లారెడ్డి డీఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ రామన్, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సురేందర్‌ను తరిమికొట్టండి

- కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ పిలుపు

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి సురేందర్‌ను గ్రామాల్లోకి రాకుండా ఎల్లారెడ్డి మండలంలో తరిమికొట్టాలని కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం యాచారం గ్రామం నుంచి మదన్మోహన్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉత్నూర్, వజ్జేపల్లి, తిమ్మాజీవాడి, తుక్కోజివాడి, భూంపల్లి, లింగంపల్లి, మోడేగాం, పద్మాజీవాడి, కల్వరాల్, పద్మాజీవాడి క్రాస్‌రోడ్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సురేందర్‌కు ఓటమి ఖాయమన్నారు. కెసిఆర్ పంపించిన డబ్బు సంచులతో గెలిచేందుకు సురేందర్ కుయుక్తులు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రూపాయి రూపాయ చందాలు వేసి సురేందర్‌ను గెలిపిస్తే కెసిఆర్‌కు



ప్రచారంలో పాల్గొన్న మదన్‌మోహన్

అమ్ముడుపోయాడని మదన్మోహన్ విమర్శించారు. చైతన్యవంతులైన ఎల్లారెడ్డి బిడ్డలు ఓటుతో సురేందర్‌కు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పెన్షన్లు, పథకాలు రావంటూ కొంతమంది బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలు చేసే వారికి డిసెంబర్ 3 తర్వాత బుద్ధి చెప్తానని ఆయన హెచ్చరించారు.

రానున్నది కాంగ్రెస్ సర్కార్..

రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పార్టీ అభ్యర్థి మదన్మోహన్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలకు, వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అర్హులందరికీ పథకాలను అందిస్తుందని ఆయన తెలిపారు. ధరణి ద్వారా భూములు కోల్పోయిన ఎల్లారెడ్డి బిడ్డలకు అండగా ఉంటానన్నారు. అసైన్డ్ భూముల పరిష్కారం కోసం పాటుపడతానని హామీఇచ్చారు.

ఆదర్శ పాలన అందిస్తా..

ఎల్లారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాఠశాలలు, సిసి రోడ్లు, తాగునీటి సదుపా యాలను, సైడ్ కాల్వలను నిర్మిస్తానని ఆయన చెప్పారు. ఎమ్మెల్యేగా తనకు రాష్ట్రప్రభుత్వం అందించే జీతాన్ని మొత్తం వెచ్చించి నెలకు ఒకరికి పక్కా ఇంటిని నిర్మిస్తానని ఆయన చెప్పారు. సదాశివనగర్ మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రె స్ పార్టీకి చ ందిన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డిలో గులాబీ జెండా ఎగరవేస్తాం

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

ఎల్లారెడ్డిలో గులాబీ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు. మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో గురువారం ప్రత్యేక బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిలో మరోసారి విజయం సాధించబోతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన తనకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే రాబోతుందన్నారు. మరోసారి నన్ను ఆశీర్వదిస్తే ఎల్లారెడ్డిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతానని తెలిపారు. అనంతరం స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగం భూషణం, ఎంపీపీ కౌడి రవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మద్ది మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయిరెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, నాయకులు సంజీవులు, జంగం భూషణం, నరసారెడ్డి, పవురాజు, నర్సింలు, రాజయ్య, వెంకట్ రామ్‌రెడ్డి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఊరేగింపులో ఎమ్మెల్యే జాజాల

కళ్యాపూర్ గ్రామంలో గడపగడపకూ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఒడ్డెక్క మోహన్ ఆధ్వర్యంలో గురువారం గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు రాగా, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడతాయని ఆయన అన్నారు. గ్రామంలో ప్రతివార్డులో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.

చెరుకు క్రషింగ్ ప్రారంభం



క్రషింగ్ ప్రారంభిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని గాయత్రీ షుగర్ ఫ్యాక్టరీలో గురువారం చెరుకు క్రషింగ్ ప్రారంభించారు. వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించి గానుగానూ ప్రారంభించారు. రైతులు చెరుకును తరలించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి చైర్మన్ ఐరేని నర్సయ్య, సిజిఎం హరిబాబు, జిఎం ఇంజనీరింగ్ వీరరాజు, సిజిఎం ఫైనాన్స్ మాలకొండయ్య, ఎజిఎం యచ్.ఆర్.వెంకట్‌రావు కార్మిక నాయకులు అనిల్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా ఎన్నికల ప్రచారం

- పతుల కోసం సతులు, బంధువుల క్యాంపెయిన్
- పల్లె, పట్నం జనంతో మమేకం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నికలు దగ్గర పడడంతో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. నామినేషన్ వేసిన అభ్యర్థుల కుటుంబ సభ్యులు గ్రామాలకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి గడపనూ సందర్శిస్తూ.. ప్రజల ఓట్లను అభ్యర్థిస్తూ.. నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.



ప్రచారంలో పాల్గొన్న పలువురు

అసెంబ్లీ ఎన్నికల వేడి గ్రామాల్లో రాజుకున్నది. నామినేషన్లు వేసిన అభ్యర్థుల ప్రచారం ఊపందుకున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. మద్దతుగా కుటుంబ సభ్యులు, సన్నిహితులు నియోజకవర్గంలో క్యాంపేయిన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ఇతర అభ్యర్థుల గెలుపు కోసం పతుల కోసం సతుల ఫ్యామిలీ మెంబర్స్ ప్రచారంలో దూకుడు పెంచారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మెజార్టీ కోసం తనయులు పోచారం భాస్కర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, వారి బంధువులు, గెలుపే లక్ష్యంగా నిత్యం పల్లె, పట్నం అన్న తేడా లేకుండా గడపగడపనూ సందర్శించి.. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని జనానికి వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి సతీమణి మంజుల, కుమారుడుతో పాటు వారి వియ్యంకురాలు సుచిత్ర రెడ్డి ఓటర్లతో కలిసిపోతున్నారు. అలాగే ఇతర పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం సకుటుంబ సమేతంగా ప్రచారం చేస్తున్నారు.

గ్రూప్ సభ్యులకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన భువనేశ్వరి మహిళా సంఘం సభ్యులు తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. మూడు సంవత్సరాల క్రితం గ్రూప్ సభ్యులం పది మంది కలిసి బ్యాంకు రుణం తీసుకున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. పదిమంది సభ్యులు నుండి ఒక సభ్యురాలు రుణం చెల్లించలేదన్నారు. దీంతో తీసుకున్న రుణాన్ని మొత్తం ఒకేసారి చెల్లిస్తే మళ్లీ కొత్త రుణం ఇప్పిస్తానని, తమ క్లస్టర్ ఇంచార్జి అయిన రవి తెలపడంతో మూడు సంవత్సరాల క్రితం లోన్ మొత్తం ఒకేసారి చెల్లించినట్లు తెలిపారు. అప్పటినుండి


వినతి పత్రాన్ని అందజేస్తున్న మహిళ సంఘం సభ్యులు

ఇప్పటివరకు ఎన్నిసార్లు కొత్త రుణం గురించి అడిగినా పొంతనలేని సమాధానాలు చేస్తూ క్లస్టర్ ఇంచార్జి రవి తప్పించుకుంటున్నాడని, కానీ రుణం ఇప్పించలేదని పేర్కొన్నారు. దీంతో మూడు సంవత్సరాలుగా గ్రూప్ సభ్యులకు కొత్త రుణంతో పాటు, గత మూడు సంవత్సరాల కు సంబంధించిన పావలా వడ్డీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంఘ సభ్యులకు కొత్త రుణంతోపాటు, గతంలో తీసుకున్న రుణం చెల్లించిన దానికి పావలా వడ్డీ అందించి న్యాయం చేయాలని వినతిపత్రంలో భువనేశ్వరి మహిళా సంఘం సభ్యులు తహసిల్దార్‌ను వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక


ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైక విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర స్థాయి అండర్ -14 ఫుట్‌బాల్ పోటీల్లో గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.సుశాంత్, కే. కార్తీక్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఏ. దుర్గారెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 10 న పట్టణంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అండర్ -14 ఫుట్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబరిచారు. ఈనెల 17,18,19 తేదీల్లో గద్వాల్ జోగులాంబ లో రాష్ట్ర పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని. ఆర్మూర్ సాంఘిక సంక్షేమ వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, శ్రీధర్, షీలా రాణి. స్వామి. రవి. గంగాధర్. చిన్నయ్య. సురేష్. చెన్నారెడ్డి. వ్యాయామ ఉపాధ్యాయుల కే. రాజేందర్. అర్జున్ కళాశాల పాఠశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్‌ను అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి


మృతి చెందిన ముత్తెన్న

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కల్లెడ గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి మరకంటి ముత్తెన్న(45) మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపా రు. పోలీసుల కథనం ప్రకారం.. కల్లెడ గ్రా మంలోని ముత్తెన్న ఉదయాన్నే తన పొలాన్ని దుక్కి దున్నడానికి ట్రాక్టర్ తీసుకొని వెళ్ళాడు. మార్గమధ్యంలో మరొకరి ఇసుక ట్రాక్టర్ గెట్టు పైకి ఎక్కడం లేదని చూసి ముత్తన్న ఆ ట్రాక్టర్ డ్రైవర్ ను దింపేసి గేట్టు పైకి ఎక్కించే ప్రయత్నంలో ఒక్కసారిగా ఇంజన్ లేసి తిరగబడటంతో ముత్తన్న అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య మరకంటి సంగీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

దీర్ఘ కాలిక ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి

- ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందంగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దీర్ఘ కాలిక ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. ఎస్టీయు నిజామాబాద్ జిల్లా శాఖ 77 వ వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ సంఘం కార్య కలాపాల నివేదికను, జిల్లా ఆర్థిక కార్యదర్శి అఫ్జల్ బేగ్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సదానందం గౌడ్ మాట్లాడుతూ డీఏ, డీఆర్, పీఆర్సీ, సరెండర్ లీవు ఎన్ క్యాష్ మెంట్, వైద్య బిల్లులు, జిపిఎఫ్, టిఎస్ జీఎల్ఐ, రుణాలు క్లెయిమ్స్ ఇలా వివిధ రకాలుగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లింపులు చేయాలన్నారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ గ్రేడ్-2 పోస్ట్ మల్టీ జోన్ కావడం తో జిల్లాలు మారినప్పుడల్లా జిపిఎఫ్ చెల్లింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, జిపిఎఫ్‌కు బదులుగా ఏజీ జీపీఎఫ్ ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ (ఈహెచ్చ్‌టీ) కొత్త ఆరోగ్య పథకం మరియు సీఎం బ్రేక్ ఫాస్ట్ అమలుకు విధి విధానాలు విడుదల చేయాలని అన్నారు. సిపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లందరికీ ఒకటో తేదీ న జీతాలు చెల్లిస్తామని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టో (ప్రణాళిక) లో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి



మాట్లాడుతున్న ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందంగౌడ్

రమేశ్ పూర్వ జిల్లా బాధ్యులు కే.శివచరణ్ , పి.బాలచంద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఏఎస్. ధర్మేందర్, సహాధ్యక్షులు పి.రమేష్, వై. శ్రీనివాస్ రావు, డి.మహేశ్వర్, ఉపాధ్యక్షులు బి.మల్లయ్య, డి.సుధాకర్ రెడ్డి, పి.యాదగిరి, మాక్బూల్ హుస్సేన్, రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సి.శ్రీకాంత్, ఆదనపు ప్రధాన కార్యదర్శులు కె.గంగా కిషన్, వై.వెంకటేశ్వర్ రావు, కె. కాంత రావు, కార్యదర్శులు టీ.శ్రీనివాస్, ఎం ఏల్ పవన్ కుమార్, ఈ.సాయిబాబా, ఎంఏ.వహెద్, ఆర్థిక కార్యదర్శి మీర్జా అఫ్జల్ బెగ్, ఆర్థిక కమిటీ సభ్యులు ఏ.రత్నాకర్, ఇక్బాల్ అలీ ఖాన్, సలహాదారులు జే.గంగయ్య, ఆర్. వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర కౌన్సిలర్స్ పి.బాలచంద్రం, బీ.శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కామారెడ్డి జిల్లా అద్యక్షులు రాములు తెలిపారు.

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంచుకోవద్దు

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉంచుకోకూడదని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం అన్నారు. డెంగ్యూ వ్యాధి పై అవగాహన కార్యక్రమం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ పట్టణ ఆరోగ్య కేం ద్రాలైన పెర్కిట్, మామిడిపల్లి, హౌసింగ్ బోర్డ్ లోని ఆశలు, సిస్టర్ లకు నిర్వహించారు . జిల్లా మలేరియా అధికారితో పాటు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ వల్ల వ్యాప్తి చెందు తుంది కావున కొబ్బరి చిప్పలు, పాత కూలర్లు, పాత బకెట్లు, టైర్లు వంటి వాటిల్లో నీటి నిల్వలను తొలగించాలని తెలిపా రు.


మాట్లాడుతున్న మలేరియా అధికారి డాక్టర్ తుకారాం

ప్రతి శుక్రవారం డ్రైడే జరపాలని అన్నారు. ప్రస్తుతం వ్యాధి తగ్గుముఖం పడుతుందని తెలిపారు. ఆర్మూర్ వైద్యాధికారిణి ఆయేషా, గోవింద్ పెట్ వైద్యాధికారి ణి డాక్టర్ మానస, మామిడిపల్లి వైద్య అధికారిని డాక్టర్ శ్వేత, సబ్ యూనిట్ అధికారి సాయి చంద్రశేఖర్, ఆశాలు, సిస్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు గణేష్, మోహన్ పాల్గొన్నారు.

ముప్కాల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-ముప్కాల్

కేజీబీవీ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎన్.దివ్యశ్రీ 'కళా ఉత్సవ్ విజువల్ హార్ట్ టు డీ డ్రాయింగ్' కాంపిటేషన్ జిల్లా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఎస్వో జి.వినోద తెలిపారు. ఈ నెల 10న జిల్లా స్థాయిలో చేపట్టిన పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిందని అన్నారు. ఈ నెల 15న రాష్ట్ర రాజధాని


దివ్యశ్రీని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

హైదరాబాద్‌లోని సీసీఆర్టీ మాదాపూర్ 'కళా ఉత్సవ్ విజువల్ ఆర్ట్ టు డీ డ్రాయింగ్' కాంపిటేషన్ 'స్టేట్ లెవల్' పార్టీస్పెంట్ సర్టిఫికేట్ ను అందుకుంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థిని ఎన్.దివ్యశ్రీని,వ్యాయమ ఉపాధ్యాయురాలు ప్రమీలను ప్రిన్సిపాల్ జి. వినోద, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్వో జి.వినోద ఉపాధ్యాయులు ఉన్నారు.

తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మాజీ సర్పంచ్ పృథ్వీవల్లబ్ కొద్దిరోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మనస్సు మార్చుకొని గురువారం వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోరకు నిరంతరం కృషి చేస్తానని పృథ్వీవల్లబ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు నర్సయ్య, సాదుల్లా తదితరులు ఉన్నారు..

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని నాగంపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్టానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ పార్టీ నాయకులు ఓటర్లకు కారు గుర్తుకు ఓటయ్యాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. బాల్కొండ నియోజకవర్గనికి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని మరవకుండా ఓటు వేసి మళ్ళీ ప్రశాంత్ రెడ్డిని తిరిగి బాల్కొండ ఎమ్మెల్యేగా గెలుపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రచార కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేసీఆర్ సభకు మండలంలోని కేసుపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలివెళ్లినట్టు సర్పంచ్ మహేశ్వర్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ లోని డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తల్లి వెళ్ళినట్లు సర్పంచ్ మహేశ్వర్ తెలిపారు.

మతోన్మాద, ఫాసిస్టు పార్టీలను ఓడించాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ప్రభాకర్



ప్రజాపంథా ఎన్నికల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు నియంత్రత్వ, మతోన్మాద, ఫాసిస్టు బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎంలను ఓడించాలని సీపీఐఎంఎల్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో ఎన్నికలపై అవగాహనకోసం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఎన్నికల పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మతఉన్మాదిగా మారిన బీజేపీకి బిటీంగా పని చేస్తున్న బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించాలని తెలిపారు. ప్రజాస్వామిక హక్కులకోసం నిలబడే వారికి మద్దత్తు ఇవ్వాలని ఆయన కోరారు. కేసీఆర్ రెండు దఫాలుగా గెలిచిన ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. జిల్లాలో షుగర్ ప్యాక్టరీ మూతపడ్డదని ఇప్పటికి దాని పై ఎలాంటి చర్యలు లేవన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేసీఆర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రజలు ఈ సారి మత్తశక్తులు అయిన బీజేపీ, ఎంఐఎం నియంతృత్వ బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి తగిన బుద్ది చెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి దేవారం, జిల్లా నాయకులు రామకృష్ణ, సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, పిడిఎస్‌యూ అధ్యక్షులు నరేందర్, నాయకులు నజీర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీవి కారు కూతలు.. కరెంటు కోతలు

- కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధిని దూరం చేసుకున్నట్టే
- చౌట్‌పల్లి -మెట్ల చిట్టాపూర్ రోడ్డు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేసిందే
- కోటి లింగేశ్వర స్వామి మీద ఒట్టేసి చెబుతున్నా.. బీజేపీ కేంద్రం నిధులని అబద్దాలు చెబుతోంది
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి


ప్రచారంలో మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీవి వట్టి మాటలు.. కరెంటు కోతలు అని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం కమ్మర్ పల్లి మండలంలోని చౌట్‌పల్లి, బషీరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కరెంటు కోతల చరిత్రనే తప్ప రైతు కడుపు నిండా కరెంటు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు సరిపడా కరెంటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కర్ణాటకలో అధికారంలోకి వచ్చి ఐదు గంటల కరెంటును కూడా సరిగ్గా ఇవ్వలేకపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో కరెంటు పరిస్థితి ఏమవుతుంతో ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయానికి కరెంటు ఇచ్చి ప్రోత్సహించడం లేదన్నారు. మహారాష్ట్రలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం లక్షా ఎనభై వేల రూపాయల డీడీ చెల్లించాల్సి ఉంటుంద న్నారు. అదే తెలంగాణలో అయితే ఆరు వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నామన్నారు. వ్యవసాయానికి విద్యుత్తును వాడుకుంటే మహారాష్ట్రలో బిల్లు కట్టాలని, తెలంగాణలో బిల్లు కట్టే అవసరమే లేకుండా కేసీఆర్ కరెంటు ఇస్తున్న సంగతి మరిచిపోవద్దన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలకు పనిచేయకపోతే ఓడగొడతారనే భయంతో పాటు పనిచేస్తే ఓటు వేసి గెలిపిస్తారని భరోసా కూడా ఉండాలన్నా రు. మళ్లీ మూడోసారి అధికారంలోకి రాగానే కొత్త బీడీ పీఎఫ్, వచ్చిన వారికి బీడీ పింఛన్ ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మిగిలిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. ప్రతిరైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని, ఇందుకు తనది, ఎంపీ సురేశ్‌రెడ్డిది జిమ్మేదార్ అని హామీ ఇచ్చారు. చౌట్‌పల్లి, తన సొంత గ్రామం లాంటిదన్నారు. తన మేనత్తను ఇదే ఊరికి ఇచ్చామన్నారు. చౌట్‌పల్లిని రూ. 60.36 కోట్లతో అభివృద్ధిని అందించాన్నామన్నారు. సబ్‌స్టేషన్, గోదాం నిర్మించామన్నారు. చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించామన్నారు. బషీరాబాద్‌లో మాటు కాలువ గండ్లు పడుతున్న చోట సీసీ లైనింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు.

గట్టు పొడిచిన వాగు ప్రాజెక్టు, హన్మంత్‌ొండ్డి ఎత్తిపోతల నీళ్ల బషీరాబాద్‌కు పరిపూర్ణంగా అందేలా చేసి రెండు పంటలు పండేలా చేసే బాధ్యత తనది అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుందామన్నా రు. ఎంతో అభివృద్ధిని అందించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మన దగ్గరకు వచ్చి ఓటు అడిగే నైతిక హక్కు, సతా ఉన్నాయన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను వేటాడేందుకు వచ్చిన వేటగాడినని మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. తెలంగాణకు సైనికుడిగా ఉన్న కేసీఆర్‌ను కొడితే ఒక్కరు కూడా ఊరుకోరని గుర్తించుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి వేటకు వచ్చిన తుపాకీ రామన్న అని ఎద్దేవా చేశారు. మహిళలు, యువకులు బోనాలు, బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. యాదవులు గొర్రెపిల్లను, గంగపుత్రులు చేపలను, చేపబుట్టలను మంత్రికి బహుమానంగా అందజేశారు. కార్యక్రమంలో మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మార్నింగ్ వాకర్స్‌తో షబ్బీర్ అలీ సమావేశం


మార్నింగ్ వాకర్స్‌తో షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ గురువారం మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాలని వాకర్స్‌ను కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలనను చూసి ప్రజలు విరక్తి చెందుతున్నారని, ఈసారి అర్బన్‌లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని మార్నింగ్ వాకర్స్ షబ్బీర్ అలీకి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతోపాటు వాకర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిగాల గణేష్‌గుప్తను గెలిపించండి

- బిగాల సతీమణి ప్రచారం

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సతీమణి లత బిగాల, నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ గురువారం గంగస్థాన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి లత బీగాల

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్ అలీకి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మద్దతు ప్రకటిస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రెండు పార్టీలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందుకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

నాగపూర్‌లో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ గ్రామంలో గురువారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచార పత్రాలను ప్రతీ ఇంటికి ప్రతీ గడపకు అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజలు కూడా మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సి విభాగం మండల నాయకులు పాలెపు రవి కిరణ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల రాజన్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్ లోని మూడవ బూత్ లో గురువారం బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. సీఎం కేసీఆర్ పాలనలో మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటర్లకు కరపత్రాలు, మేనిఫెస్టో పత్రాలను అందజేశారు. గ్రామంలో బిఆర్ఎస్ కు మంచి ఆదరణ ఉందని అన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ సభ్యులు రామరాజు గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్. రహీముద్దీన్, కొండా అశోక్, స్వామినాథ్, వెంకటేష్, అఖిల్, షాదుల్లా, శ్రీకాంత్, సమీర్, మోతిరామ్, వసీముద్దీన్, బాలు, రమాకాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌లో యువకుల చేరిక

నవతెలంగాణ-డొంకేశ్వర్

నికాల్‌పూర్ గ్రామానికి చెందిన కొందరిరు యువకులు బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిసెరం భూమేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రచారం చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూరు మండల కేంద్రానికి చెందిన బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గురువారం మోర్తాడ్ ప్రజా నిలయంలో పన్నాల రాజేశ్వర్ రెడ్డికి సునీల్ కుమార్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి బలంగా వీస్తుందని, తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకేట రవి, పాలెపు నరసయ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషివల్లే అభివృద్ధి పనులు చేశాం

- నిజామాబాద్‌రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- మండలాలు ఏర్పాటు, ఆస్పత్రి ఏర్పాటు
- నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎంకు విన్నపం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని ఎఫ్‌సిఐ గోదాంలో వద్ద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై ప్రజలకు అభివాదంచేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషివల్ల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మోపాల్, ఇందల్ వాయి మండలం ఏర్పడ్డాయని, ఇటీవలే రామడుగు మండలంగా ప్రకటించారని తెలిపారు. కేసీఆర్ కృషి వల్ల ధర్పల్లి మండలంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేశారన్నారు. ధర్పల్లి మండలంలో నర్సింగ్ కాలేజీ మంజూరు చేయాలని కోరారు. డిచ్‌పల్లి మండలంలోనూ డిగ్రీ కళాశాల మంజూరు చేశారని, తెలంగాణ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో తండాలను 50 గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అన్నారు. నియోజకవర్గంలో పోడు భూములకు 3000 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. దానివల్ల వారికి ఉపాధి కల్పించిన వారుమవుతామని వారు పేర్కొన్నారు. జక్రన్‌పల్లి మండలకేంద్రంలో ఎయిర్‌పోర్ట్ కోసం ఎదురుచూస్తున్నారని, ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా వచ్చిందని, కానీ కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 100 కోట్లు మంజూరు చేసి విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు 17వేలకోట్ల రూపాయలు రుణమాఫీ చేశారని, ఇంకో 4వేలకోట్లు రుణమాఫీ చేయాల్సి ఉందని, దాన్ని కూడా చేసి కాంగ్రెస్ బిజెపి నాయకుల నోరు మూపించాలన్నారు. గుండారం మండలాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్‌ను కోరారు. ఇంకో పదివేల గృహలక్ష్మి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండలంలో ఐటిఐ కాలేజ్‌ని మంజూరు చేశారని ధన్యవాదాలు తెలిపారు. 21 ప్యాకేజీ పనులు తొందరగా జరుగుతున్నాయని, నాలుగు పంపులు కంప్లీట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. మంచిప్ప రిజర్వాయర్ కింద ముంపు గ్రామ ప్రజలకు సరైన నష్టపరిహాన్ని ఇప్పించాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్ట్‌తో నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులు, జడ్పీ చైర్మన్ దదన్నగారి విఠల్రావు,మాజీ స్పీకర్ మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి, ఒలింపిక్ జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు దర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎంఎల్‌సీ వీజీ గౌడ్, జడ్పీటీసిలు సుమన రవిరెడ్డి, దాసరి ఇందిరా లక్ష్మీ నర్సయ్య, ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరిదాస్, కో ఆప్షన్ సభ్యులు షేక్ నయీమ్, షేక్ హుస్సేన్, యూత్ నాయకులు మోహమ్మద్ నజీర్, యూసుఫ్, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, సర్పంచుల, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. నిజామాబాద్ మాజీఎంపీపీ భూమారెడ్డి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కారు గుర్తుకు ఓటేసి మూడోసారి గెలిపించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-డొంకేశ్వర్

మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబల్ రోడ్లు వేయించానని, మండల కేంద్రంలోని 70 మందికి వికలాంగుల పెన్షన్ ఇస్తున్నామని, బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 6016 రూపాయలు పెన్షన్ వికలాంగులకు ఇస్తామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో డొంకేశ్వరం మండల సర్పంచ్ చాయ చాందు, ఎంపిటిసి శ్రీకాంత్ గారూ, మండల అధ్యక్షులు నక్కల భూమేష్ సీనియర్ నాయకులు కుంట రాములు సొసైటీ చైర్మన్ బార్ల భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరొక్కసారి అవకాశం ఇవ్వండి

- రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సీఎం అభ్యర్థులు కరువు

నవతెలంగాణ-ముప్కాల్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్ పల్లి మండలంలోని చౌట్ పల్లి, బషీరబాద్ గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. అక్కడి నుంచి నిజామాబాద్ రూరల్‌లో జరిగిన సీఎం కేసీఆర్ సభలో పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు బంధు, రైతు భీమా, పెట్టుబడి, సబ్సిడీ పథకాలు, పింఛన్లు, పేదింటి ఆడపడుచుల వివాహాల కోరకు ఒక లక్ష రూపాయలను అందజేస్తున్న విషయాలను గుర్తుచేశారు. మంత్రిగా బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశాను, ఇక నిర్ణయం తీసుకోని నన్ను గెలుపించుకోవాల్సిన బాధ్యత మీదేనని అన్నారు. మండలంలో 15 వేల జనాభా ఉంటే 10,230 మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నట్లు గుర్తుచేశారు. ఆలయాలు, మసీదులకు రూ. 3 కోట్లు, ఆయా కుల సంఘాలకు రూ.4 కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రంలో తిరిగి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డిలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు విని మోసపోవద్దని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అసలు సీఎం అభ్యర్థులు లేరని, వారిని నమ్మి ఆ పార్టీలకు ఓటేస్తే మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకున్నట్లు అవుతుందని అన్నారు. ఓటువేసే సమయంలో ఓటర్లు సమాలోచనలు చేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి 75 వేల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో రెండు దఫాలు ఎమ్మెల్యేగా కొనసాగుతూ రాష్ట్ర మంత్రిగా బాల్కొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి పనుల్ని చూసి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా యాదవసంఘం ఆధ్వర్యంలో మంత్రికి గొర్రెపిల్లను బహూకరించారు. క్రార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మాజీ స్పీకర్ కే.ఆర్. సురేష్ రెడ్డి, కోటపాటి నర్సింహానాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, స్థానిక సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఆర్మూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్దం నడ్పన్న, టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉప సర్పంచులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, వేంపల్లి, రెంజర్ల సొసైటీ చైర్మన్లు, కో అప్షన్ సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్జర్వర్ల సమక్షంలో

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



పాల్గొన్న కలెక్టర్, అధికారులు

బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజెషన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా గురువారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. సాధారణ పరిశీలకులు ఎం.సుబ్రాచక్రవర్తి-ఐఏఎస్, లలిత్ నారాయణ్ సింగ్ సందు-ఐఏఎస్, గౌతమ్ సింగ్-ఐఏఎస్ ర్యాండమైజెషన్‌ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌తో పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడంపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలకుల దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఆరు సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 1549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 7131 మందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, సీపీఓ బాబూరావు, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజెషన్

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజెషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అర్బన్ సెగ్మెంట్ నుండి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల ఎదుట ఎన్నికల సంఘం నిబంధలను అనుసరిస్తూ పారదర్శకంగా బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ ప్రక్రియలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, అర్బన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.మకరందు తదితరులు పాల్గొన్నారు.

రామడుగు ప్రాజెక్ట్ అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే

- ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌ను బొందపెట్టండి
- డాక్టర్ భూపతిరెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రామడుగు ప్రాజెక్టు ను గతంలో 25 కోట్ల నిధులతో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయే నని రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం అయన మండలంలోని రామడుగు, కేసారం, మైలారం, దుబ్బాక, డిబి తండా, రేకులపల్లి, ఎస్‌బి తండా, దమ్మన్నపేట్, మార్యతండా, బీల్యాతండా, గోవింద్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి చెయ్యలేదని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బొందపెట్టాలని సూచించారు. కేవలం అబద్దాల ప్రచారంతో కాలం గడిపినారే తప్ప ప్రజలకు మంచి చేసిందేమి లేదని అన్నారు. గ్రామాల్లోని పేద ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్‌లు, దళితులకు మూడెకరాలు, దళిత బంధు, బిసి బంధు, ఉద్యోగాలు ఇవ్వలేదని, 57 యేండ్లకు పింఛన్లు ఇవ్వలేదని, ప్రతి మూడెకరాలు సాగునీరు అందివ్వలేదని, పోడు భూముల సమస్య తీర్చలేదని అన్నారు. మరోసారి పట్టం కట్టమని గెలిపించామని ఎమొఖం పెట్టుకొని అడుగుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు నిలదీయాలని అన్నారు. ఇచ్చిన కొన్ని పథకాలు కేవలం వారి అనుచరులకు అందాయి తప్ప అమాయక నిరుపేదలకు అవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్‌షోలో గ్రామాల్లోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో భూపతిరెడ్డికి స్వాగతం పలికారు,అలాగే రామడుగు గ్రామానికి చెందిన దుమాల నర్సారెడ్డి కూతురు దుమాల కీర్తి రెడ్డి భూపతిరెడ్డికి ఎన్నికల ఖర్చు నిమిత్తం 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్,నాయకులు కాటిపల్లి నగేష్ రెడ్డి, సుబేందర్, సంతోష్ రెడ్డి, మహేందర్, చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, ఇమ్మడి గోపి, కార్య కర్తలు ,మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలింగ్ బృందాల పాత్ర కీలకం

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, డేటా క్లియర్ చేయాలని అన్నారు. రహస్య ఓటింగ్ పాటించేలా కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని, మిషన్లలో సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే సెక్టోరల్ అధికారికి తెలపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నలుగురు సిబ్బంది కేటాయిస్తున్నామని, అందులో ఒకరు తప్పనిసరిగా మహిళా ఉంటారన్నారు. ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రెసిడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారన్నారు. పి .ఓ. లు డైరీని జాగ్రత్త రాయాలని, పోలింగ్ కు ముందు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలాని పోలింగ్ అనంతరం నిర్దేశించిన ప్యాకెట్ వారీగా నిర్ణీత నమూనాలో ఫారాలు నింపి సీలు చేసి రిసిప్షన్ కౌంటర్ లో అందించేలా చూడాలన్నారు. పిఓ .లు, ఎపిఓ లకు శిక్షణలో ప్రాక్టికల్ గా పోలింగ్ ఏ విధంగా నిర్వహించాలో చొయించాలని మాస్టర్ ట్రైనీలకు సూచించారు. అదేవిధంగా పురుష, మహిళా ఓటర్ల జాబితాను ఎలా మార్క్ చేయాలో వివరించాలన్నారు. ఈ నెల 23,24 తేదీలలో అభ్యర్థులు, గుర్తుల ను బ్యాలట్ యూనిట్లలో కమీషనింగ్ చేస్తామన్నారు.

ధరణిని బంద్ చేస్తే.. దళారీ రాజ్యమే

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై మాట్లాడారు. 'తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని ఆ పార్టీ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోసపడ్డాం. బంగారం లెక్క ఉన్న రాష్ట్రాన్ని అక్కడి ప్రజలకు ఇష్టం లేకున్నా నాడు ఆంధ్రప్రదేశ్‌లో కలిపింది 400 మందిని పొట్టనపెట్టుకుంది. 2004లో తెలంగాణ ఇస్తా అని బీఆర్ఎస్ పొత్తు పెట్టుకొని మా పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి పార్టీ అస్తిత్వాన్నే దెబ్బతీయాలని చూసింది. తర్వాత అనేక పోరాటాలతో, బలిదానాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యింది. తెలంగాణకు నీటిని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇద్దామా..? మళ్లీ దళారుల రాజ్యం తీసుకొద్దామా? అని ప్రశ్నించారు. 58 ఏండ్ల పాలనలో తెలంగాణ ఎట్లుండే 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలా మారిందో ప్రజలే ఆలోచించాలి. సంపదను పెంచాలి, పేదోడికి పంచాలి అనే నినాదంతో ముందుకు సాగినం. ఆ సంక్షేమ పథకాలను అనుభవిస్తున్నాం. ఎవరూ అడగకముందే పెన్షన్‌ను పెంచామని తెలిపారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంటు ఇస్తున్నాం. ధాన్యాన్నీ కొనుగోలు చేస్తున్నాం. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయాలతో అందిస్తున్న మౌలిక సదుపాయాలు రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఐటీ రంగంలో దూసుకుపోతున్నామని అన్నారు. త్వరలోనే ఐటీ రంగంలో బెంగుళూరు కంటే మెరుగైన రాష్ట్రంగా ఉంటామన్నారు. తెలంగాణ వచ్చిన మొదటిలో రాష్ట్రం తలసరి ఆదాయంలో పదో స్థానంలో ఉండేదని, ఇప్పుడు దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్నామన్నారు. గతంలో రైతులకు అనేక కరెంట్ కష్టాలు ఉండేవని, సరైన కరెంటు ఉండేది కాదని, దానివల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండేవని, రైతులకు తీవ్ర ఇబ్బందులు పడి రోడ్లపై వచ్చేవారని, ట్రాన్స్‌ఫార్మర్ తిరిగి కావాలన్న దానిలో ఉన్న అవినీతి అధికారులకు లంచాలు అడుగుతుండేవారని గుర్తుచేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కరెంట్ కష్టాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో రెండు దిక్కులా గోదావరి, కృష్ణ నదులు ప్రవహిస్తున్నాయని, అటువంటప్పుడు గత ప్రభుత్వాలు సీఎంలు ప్రజలకు నీటిని ఇయ్యాలనే ఆలోచన కూడా రాలేదని, గతంలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనితీరు ఎలా ఉండేదని, ఇప్పుడు ఎలా మారిందో గుర్తించాలని కోరారు. కేసీఆర్ కిట్ వల్ల హాస్పిటల్లో బిల్లులు కట్టుడు పోయి పాపపుడితే రూ.13000 వేలు, బాబు పుడితే రూ.12000 వేలు ఇచ్చి పంపిస్తున్నామని, గిరిజన తండాలను గ్రామపంచాయతీ చేయాలని గతంలో నిరసనలు జరిగేదని, ఇప్పుడు తండాలకు స్వయం పరిపాలన అందించామన్నారు. ఇదే కాకుండా 10 శాతం గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించామని, త్వరలోనే మంచిప్ప రిజర్వాయర్ పనులు పూర్తిచేసి నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లోని వ్యవసాయానికి ఇజ్రాయిల్ టెక్నాలజీతో ప్రతి మూడు ఎకరాలకు నీటిని అందిస్తామని అన్నారు. మంచిప్ప రిజర్వాయర్లో భూములు కోల్పోయిన బాధితులకు మంచి నష్ట నష్టపరిహారం చెల్లిస్తామని హామీనిచ్చారు. గతంలో రాష్ట్రం మొత్తం మీద మూడు డయాలసిస్ సెంటర్లో ఉంటే వాటిని 103 సెంటర్లకు పెంచిన డైలాగ్స్ పేషెంట్లకు రూ.2000 పెన్షన్ కూడా అందిస్తున్నాం. బీఆర్ఎస్ పార్టీ పెట్టబోయే బ్యూరో పథకాన్ని గల్ఫ్ కుటుంబాలకు కూడా వర్తింపజేసేలా ఆలోచన చేస్తున్నాం. ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల నాయకుడు. ఆయన ఇంట్లో ఎప్పుడు చూసినా జనమే ఉంటారు. అటువంటి మంచి మనిషిని అనుభవజ్ఞుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ నియోజకవర్గ ప్రజలపై ఉంది. బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలి.' అని సీఎం కోరారు.



కళాకారుల ప్రదర్శన

ఆరు గ్యారంటీలను నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని బషీరాబాద్, హాసకొత్తూర్, చౌట్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో సునీల్ కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతీ మహిళ ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, పింఛన్ 4000 లకు పెంచుతామన్నారు. రైతు భరోసా కింద 15వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి 12వేలు, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు 5 లక్షల విద్యాకార్డులు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు.

పింఛను 4000 అందిస్తామని తెలిపారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ముత్యాల సునీల్

ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, దోపిడి చేసిందని బీఆర్ఎస్ పార్టీపై తిరగబడి తరిమికొట్టాలని ముత్యాల సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్ధన్
- బోర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం రూరల్ ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్ధన్, నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన యువకులు పార్టీ లో చేరారు. వారికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఈసారి రూరల్ నియోజకవర్గంలో గోవన్న గెలుపును ఎవరు ఆపలేరని తెలిపారు. యువకులను ఉద్దేశించి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. భారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్ర శేకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బాజిరెడ్డి

బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కృషి

● కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని బోధన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని నీలా, కందకుర్తి గ్రామాలలో పర్యటించగా, అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తుందని ఆయన అన్నారు. కరెంటు విషయంలో రైతాంగం ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వడంతో పాటు, 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను గృహాలకు ఉపయోగించే విద్యుత్తు బిల్లులను మాఫీ చేస్తుందన్నారు. రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను వడ్డీ మాఫీ వర్తింప చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, ధనుంజయ్, జి సాయిరెడ్డి, జావిద్ ఉద్దీన్, లచ్చె వార్ నితిన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోసుల గంగా కిషన్, మండల ఉపాధ్యక్షులు గంగా కృష్ణ, గయాసుద్దీన్, సాయిబాబా గౌడ్, యువజన నాయకులు కార్తీక్ యాదవ్, గైని కిరణ్, సిద్ధ సాయిలు, శంషొద్దీన్, సయ్యద్ సల్మాన్, ఎల్ కృష్ణ, షహబాజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత..

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి యువత కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, బోధన్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, గయాసోద్దీన్, నాగభూషణం రెడ్డి, సాయిరెడ్డి, లచ్చివార్ నితిన్, జావిద్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తి చెక్‌పోస్టు తనిఖీ



చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి వద్ద గల చెక్‌పోస్టును ఎస్సై ఉదయ్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మద్యం సరఫరా, నగదు తరలింపును అరికట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన అన్నారు. ఆయన వెంట స్థానిక సిబ్బంది ఉన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దౌర్ రత్నాకర్‌రెడ్డి యువనాయకుడు ఆధ్వర్యంలో గురువారం భారీగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని న్యాయవాది ప్రాంతంలో గడపగడపకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బోధన్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని రత్నాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలాగే పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి చేతి గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దౌర్ రత్నాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సోషల్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, బిరప్ప నవీన్, రవీందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

● జెడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని లింగంపేట్ జెడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని బాణాపూర్, బోయినపల్లి, లింగంపేట్, మోతే, కోర్పోల్, బాణాపూర్ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాపూర్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. గత పాలకులు పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. నిరంతరం ప్రజల్లో ఉండి సేవ చేస్తానని సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ప్రచారంలో మండల నాయకులు నారా గౌడ్, ఎల్లమయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ శ్రీలత సంతోష్‌రెడ్డి

యూనియన్‌కు రాజకీయాలు అనువదించడం సరికాదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ వెల్డర్స్ అసోసియేషన్ యూనియన్‌కు కొంతమంది రాజకీయం చేస్తూ రాజకీయాలు అనువదించడం సరికాదని అలాంటివి మానుకోవాలని బోధన్‌లో వెల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామస్వామి హెచ్చరించారు. గురువారం బోధన్ పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోధన్ వెల్డర్స్ అసోసియేషన్ సభ్యులంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. కొంతమంది వ్యక్తులు అసోసియేషన్‌లో ఉంటూ అసోసియేషన్‌కు రాజకీయ రంగులు పులిమి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారి మాటలు వెల్డర్స్ ఎవరు నమ్మవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఖజా మొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ మజార్, ట్రెజరర్ యూనూస్, సభ్యులు షేక్ యూసుఫ్, కరీం పటేల్, వెల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జూపల్లి రాజిరెడ్డి గురువారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మద్దికుంటలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

పార్టీ సభలకు ఆర్టీసీ బస్సులు

● ప్రజలకు ఇబ్బందులు

నవతెలంగాణ-రామారెడ్డి

రాజకీయ పార్టీలు తమ సభలు, సమావేశాలకు ఆర్టీసీ బస్సులతో జన సమీకరణ చేయడానికి బస్సులను వాడడంతో ప్రజలకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పోసానిపేట సర్పంచ్ మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిందని, ఏ రాజకీయ పార్టీలైన ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఆర్టీసీని వాడుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీకి, ప్రభుత్వానికి సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఆయా పార్టీలకు చెందిన పలువురు గురువారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ కేంద్రానికి చెందిన పోతగోని మమత రామాగౌడ్, లింగంపేట్ సింగిల్ విండో డైరెక్టర్లు పరమళ్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, సిద్ధి రాములు, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, ఈర్ల శ్రీనివాస్, ఆయా గ్రామాలకు చెందిన 200 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎల్లారెడ్డి లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జడ్పీటీసీ సభ్యులు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు మొహమ్మద్ కాసిఫ్, పార్టీ నాయకులు నారాగౌడ్, రాజు, రాజశేఖర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, పతియొద్దీన్, రవికుమార్, ఉప సర్పంచ్ కొడా రవి, అశోక్, ఎల్లమయ్య సర్పంచ్ రామిరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సురేందర్‌ను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రస్తుత ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎల్లారెడ్డి పట్టణంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వాడల్లో పర్యటించి కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు వివరించారు. ఈసారి కారు గుర్తుకు ఓటేస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే కాకుండా పెన్షన్, రైతుబంధు వంటి పథకాలు రెట్టింపు అవుతున్నాయని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రామప్ప, రైతు సంఘం కమిటీ అధ్యక్షుడు నారాయణ, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ గౌడ్, పేలాల రాములు, కృష్ణమూర్తి, రమేష్ గౌడ్, భాస్కర్, కిరణ్, సతీష్, పోచయ్య, బాలకిషన్ నాయకులు పాల్గొన్నారు.

కీడు చెయ్యని వ్యక్తి షిండే



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలుగా కొనసాగిన హనుమంత షిండే ఎవరికి కీడు చేయని వ్యక్తి అని.. సుల్తాన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సుల్తాన్ గురువారం ఎమ్మెల్యే షిండే సమక్షంలో పార్టీలో చేరడంతో ఆయన షిండే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుల్తాన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచితనం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సుల్తాన్ కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకునిగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో బిచ్చుంద అసత్ అలీ, మద్నూర్ మండల మోహిన్ పటేల్, షేక్ గఫర్, మమ్మద్, పటేల్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్సీ పటేల్, మద్నూర్ సర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

బాల్యం.. చెత్తలో

- బావిలో దిగి చెత్త సేకరించిన బాలిక
- బావిపై జాలీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరినా పట్టించుకోని బల్దియా

నవతెలంగాణ-బోధన్

బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య అందిస్తున్నామని ప్రభుత్వాలు చెపుతున్న మాటలు హామీలుగానే మిగిలిపోతున్నాయి. బడిబాట కార్యక్రమంలో బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడానికి అధికారులు చేపట్టిన కార్యక్రమం సైతం లక్ష్యం నెరవేరడం లేదు. కళ్లముందే బాలలు చెత్త ఏరుకుంటూ, భిక్షమెత్తుకుంటూ తిరిగినా పట్టించుకునే వారు లేరు. దానికి నిదర్శనమే ఈ ఫోటోలు.

గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓ చిన్నారి బాలిక సమీపంలోని వినాయకబావిలో దిగి చెత్త ఏరూకుంటూ అవస్థలు పడుతుంది. ఆ బావిలో వినాయకులను నిమజ్జనం చేసిన వ్యర్థాలు ఉన్నాయి. అలాగే పైకి రావడానికి విషపూరితమైన నీరు నిలిచి ఉన్న బాలిక ప్రమాదకరంగా పైకి చేరుకుంది. అనంతరం తన సోదరునితో కలిసి చెత్త ఏరుకుంటూ వెళ్లింది.


బావిలో చెత్త సేకరిస్తున్న బాలిక..


బావిలో నుంచి బయటకు వస్తూ..


చెత్త బస్తాలతో సోదరుడితో కలిసి వెళ్తూ..

పట్టించుకోని బల్దియా అధికారులు..

పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు నిరంతరం ఈ బావి సమీపంలోనే సంచరిస్తుంటారు. దాంతో విద్యార్థులు బావిపై కూర్చోవడం చేస్తుంటారు. పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే ప్రమాదమే. ఈ వినాయక బావిపై ఇనుపకంచే రక్షణ ఏర్పాటు చేయాలని స్థానికులు పలుమార్లు కోరినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ వినాయక బావిపై రక్షణ కంచే ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

దొరల పాలనను పారదోలండి

- కాంగ్రెస్ పార్టీని గెలిపించండి
- జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే ప్రతి కుటుంబం బాగుపడుతది అనుకుంటే కెసిఆర్ హయాంలో దొంగల పాలన, దొరల పాలన కొనసాగుతుందని అలాంటి పాలనను పారదోలే సమయం అసన్నమైందని జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పెద్ద తడుగూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి ప్రజా సమస్యలకు ఎల్లవేళల సేవలందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దత్తడుగూరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు..

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో జుక్కల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని హండెకెలూరు, సలాబత్పూర్, చిన్న షక్కర్గా, పెద్ద షక్కర్గా, సోనాల, తడిఇప్పర్గా, గోజేగావ్, ఆవలగావ్ తదితర గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రామ్ పటేల్, సీనియర్ నాయకులు మేనూర్ గ్రామ సర్పంచ్ విట్టల్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మికాంతారావు

అభివృద్ధి తప్ప నేనెవరికీ కీడు చేయలే

- ఎమ్మెల్యే హనుమంత్ షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని తాను కొందరికి మేలు చేయక పోయినా నియోజకవర్గ ప్రజలకు ఎవ్వరికీ కీడు మాత్రం చేయలేదని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. బిచ్కుంద మండలంలోని పుల్కల్, బండ రెంజల్, గుండెనమలి, వాజిద్ నగర్, సిర్ సముందర్, రాజుల్లా, కందర్పల్లి, ఫతలాపూర్ గ్రామాలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి హనుమంత్ షిండే గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హన్మంత్ షిండే వాజిదనగర్ గ్రామం సందర్శించగా సర్పంచ్ తోట అనుయాలక్ష్మీనారాయణ మహిళలతో కలసి హారతిచ్చి విజయ్ తిలకం దిద్ది స్వాగతం పలికారు. అనంతరం హన్మంత్ షిండే మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘణత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఎన్నికల్లో కామారెడ్డి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న నేపథ్యం లో మనకు కలిసొచ్చే అంశమని మన సారా ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవసంమైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించు కోవచ్చు అన్నారు. తనపై పోటీ చేసేందుకు జాతీయ పార్టీలు ఇతర జిల్లాల నుంచి అభ్యర్థులను రంగంలోకి దింపాయని, జుక్కల్ నియోజకవ ర్గంలో అభ్యర్థులు లేరా అని ఆ పార్టీలను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ ఎంపీపీ రాజు పటేల్, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు వెంకటరావు దేశాయి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు నాగనాథ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీహరిరాజు, బిచ్కుంద సొసైటీ చైర్మన్ శ్రీహరి బాలాజీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, మైనార్టీ సీనియర్ నాయకులు అసాద్ అలీ, కలీం పటేల్, పుల్కల్ సర్పంచ్ విజయ లక్ష్మి, చైర్మన్ రామ్ రెడ్డి, గుండె నెమలి సర్పంచ్ రాణి కిష్టారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సిద్ధిరాం పటేల్, ఎంపిటిసి బండకింది సాయిలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే హనుమంత్ షిండే

టీచర్ల సేవలు ఎనలేనివి

- ప్రధానోపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

టీచర్ల సేవలు ఎనలేనివని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుమార్ అన్నారు. మండలంలోని తొర్లికొండ పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు రేణుక బదిలీపై వేల్పూర్ మండలం లక్కోర పాఠశాలకు వెళ్లడంతో గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు రేణుక తొర్లికొండ పాఠశాలలో ఐదు సంవత్సరాలుగా పనిచేశారని ఆమె సేవలు ఎనలేనివని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు రేణుకను శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర సాయుధ బలగాల కవాతు

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రజలకు ప్రశాం తమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గురువారం బాన్సువాడ డి.ఎస్.పి జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో బిచ్కుంద మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికలు ప్రశాంతవంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రజలకు ఎల్లవేళలా తోడుగా పోలీసులు ఉంటారని ప్రజలు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాల అధికారి మనోజ్ కుమార్, సీఐ కృష్ణ, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ ఎస్సైలు మురళి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


కవాతు న్విహిస్తున్న పోలీసు బలగాలు

పక్కవాడినైనా.. పక్కాగా పనిచేస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

పక్క నియోజకవర్గం వ్యక్తి మనకేం చేస్తాడని విర్రవీగుతున్న స్పీకర్‌కు దిమ్మతిరిగేలా ప్రజలకు పక్కా పనులు చేస్తానని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం మోస్రా మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఒక సారి కాంగ్రెస్ చేతి గుర్తు ఓటు వేసి గెలిపించి.. పనులు చేయించుకోండి అని సూచించారు. స్పీకర్ ఇంట్లో ఒక పోస్టే ఉన్నా ముగ్గురు కలిసి గుట్టలు, చెట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఆరు సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తామని అన్నారు. నేను పక్కవాడినే అయినా ప్రజల మనిషిని అన్నారు. తెలంగాణను ఇచ్చింది సోనియామ్మ అయితే ఇక్కడ కేసీఆర్ కుటుంబం దోపిడీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే ముందుగా రైతు రుణమాఫీ, 500లకే గ్యాస్, మహిళలకు ఇలా ఎన్నో ఉచితంగా పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతాయని అన్నారు. కెసిఆర్‌కు, స్పీకర్‌కు కాలం దగ్గర పడిందని ఇక కెసిఆర్‌ను బొందపెట్టడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోదామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మణ్, నరహరి, శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్, చందూర్ జడ్పిటిసి అంబర్ సింగ్, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు యల మంచిలి శ్రీనివాస్ రావు, రమేష్ రాథోడ్, పలు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి